క్లుప్తంగా

మెట్టగుట్ట రహదారిలో కూలిన వంతెన



మెట్టగుట్ట(గంపలగూడెం): మండలంలోని పెనుగొలను–మెట్టగుట్ట ఆర్అండ్బీ రహదారిలో కాలువపై నిర్మించిన వంతెన సోమవారం కూలిపోయింది. దీంతో మెట్టగుట్ట శేషాచల స్వామి ఆలయానికి, గోసవీడు, తెలంగాణా రాష్ట్రంలోని పలు గ్రామాలకు పెనుగొలను వైపు నుంచి రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. సుమారు 25 సంవత్సరాల క్రితం వంతెన నిర్మించారు. కాగా తెలంగాణా నుంచి అక్రమంగా ప్రతిరోజు రాత్రి సమయంలో ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లు గంపలగూడెం మండల గోసవీడు, పెనుగొలను, ఊటుకూరు గ్రామాల మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయి. హెవీ లోడుతో టిప్పర్ల కారణంగానే వంతెన కూలిపోయిందని ఆయా గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే తగిన ఏర్పాట్లు చేసి గోసవీడు తదితర ప్రాంతాలకు రాపోకలు సాగించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అయోధ్యరాముడి అక్షింతల నగరోత్సవం



తిరువూరు: వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య రాముడి అక్షింతలను తిరువూరులో సోమవారం ఊరేగింపు నిర్వహించారు. మండలంలోని ఎర్రమాడు, పెద్దవరం, రాజుగూడెం, వావిలాల, మునుకుళ్ల, వెంకటేశ్వరనగర్ గ్రామాల నుంచి సేకరించిన అక్షింతలతో నగరోత్సవం నిర్వహించారు. తిరువూరు కోదండరామాలయ కమిటీ సభ్యులు సోమవరపు సత్యనారాయణ, కొల్లిపర సుబ్బారావు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు కంభం తిరుపతయ్య, దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, చెన్నోజు శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలు



తిరువూరు: నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ తిరువూరులోని పలు చర్చిలలో ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆర్సీఎం, తెలుగు బాప్టిస్టు, లేమెన్స్, క్రీస్తు సంఘం, క్రాస్ బాప్టిస్టు, కల్వరి, హౌస్ ఆఫ్ ప్రేయర్ తదితర చర్చిలలో పాస్టర్లు, సంఘకాపరులు నూతన సంవత్సర సందేశం ఇచ్చారు. ఆర్సీఎం చర్చిలో ఫాదర్ విజయకుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

4న పింఛన్ల పంపిణీ

ఇబ్రహీంపట్నం: రాష్ట్ర ప్రభుత్వం రూ.2750 నుంచి రూ.3 వేలకు పెంచిన సామాజిక పింఛన్లను ఈ నెల 4వ తేదీన పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణనాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పెంచిన పింఛన్ రూ.3వేలు లబ్ధిదారులకు అందిస్తారని పేర్కొన్నారు. ఎంపీపీ పాలడుగు జోత్స్న అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, మండల స్థాయిలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



చిట్టేల(తిరువూరురూరల్): మండలంలోని చిట్టేలలో వికసిత భారత్ ప్రచార కార్యక్రమం సోమవారం జరిగింది. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు గురించి బీజేపీ జిల్లా కార్యదర్శి పోలే శాంతి గ్రామస్తులకు వివరించారు. గ్రామంలో కొత్తగా మంజూరైన ఆయుష్మాన్ భారత్ కార్డులను, ఉజ్వల గ్యాస్ కనెక్షనను పంపిణీ చేశారు. ఈఓపీఆర్డీ వెంకటరత్నం, సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. వికసిత భారత్ క్యాలెండర్లను ఆవిష్కరించారు.

భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం



మధురానగర్(విజయవాడసెంట్రల్): శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణ మండలి ఆధ్వర్యాన ముత్యాలంపాడులో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదా రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు, శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు రంగనాథస్వామికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఆగిరిపల్లిలో లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెంకటప్రతాప్ అప్పారావు



ఎమ్మెల్యే రక్షణనిధికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిలో న్యూ ఇయర్ కేక్ కట్ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, పాస్టర్ ఎలీషా తదితరులు

నూతన సంవత్సర వేడుకలు జిల్లాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాలు, పలు గ్రామాల్లో యువకులు కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ కేకులు కట్ చేశారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేరింతలు కొడుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఇబ్రహీంపట్నం: కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిలో జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, రాంబాబు దంపతులు న్యూ ఇయర్ కేక్ కట్చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ మోగులూరి ఎలీషా దేవున్ని నమ్మితే అన్నీ శుభాలు కలుగుతాయని ప్రత్యేక ప్రార్థన చేశారు. గుంటుపల్లి రామకృష్ణనగర్ షారోను ప్రార్థనా మందిరంలో ఎంపీపీ పాలడుగు జోత్స్న, దుర్గాప్రసాద్ దంపతులు ప్రార్థనల్లో పాల్గొని కేక్ కట్చేశారు. హిందూ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రజలు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుని స్వీట్లు పంచుకున్నారు.

గంపలగూడెంలో..

గంపలగూడెం: నూతన ఆంగ్ల సంవత్సరం వేడుకల సందర్భంగా మేడూరు శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం, నెమలి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం, మెట్టగుట్ట శేషాచల శ్రీనివాసస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో చర్చిల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో విశ్వాసకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గంపలగూడెం మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఉద్యోగులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

తిరువూరులో..

తిరువూరు: నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ తిరువూరులో వేడుకలు జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి బాణా సంచా కాలుస్తూ, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ యువత నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధికి తిరువూరు, విస్సన్నపేట జెడ్పీటీసీ సభ్యులు యరమల రామచంద్రారెడ్డి, బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, గంపలగూడెం, విస్సన్నపేట ఎంపీపీలు చావా వెంకటేశ్వరరావు, పిల్లి మెర్సీ వనజాక్షి, తిరువూరు సీఐ నబీ, నాలుగు మండలాల ఎస్ఐలు, పీఏసీఎస్ చైర్పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో, నగర పంచాయతీ కార్యాలయంలో నూతన సంవత్సర సందర్భంగా చైర్పర్సన్ గత్తం కస్తూరిబాయి కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. తిరువూరు యూటీఎఫ్ కార్యాలయంలో, సిద్ధార్థ స్కూల్లో ఉపాధ్యాయులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరువూరు కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి మోతీలాల్కు న్యాయవాదులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చాట్రాయిలో..

చాట్రాయి: ఏపీ కో–ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తన గృహంలో మండల వైఎస్సార్ సీపీ నాయకుల మధ్య సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మిద్దె బాలకృష్ణ, మండల పరిషత్ అధ్యక్షురాలు లంకా నిర్మల, ఉపాధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి, చల్లగుళ్ల జగన్మోహనరావు, జెడ్పీటీసీ సభ్యురాలు అనూషా, వైఎస్సార్ సీపీ నాయకులు చెలికాని బాబ్జీ, దామెర ప్రసాదుబాబు, కారంగుల వాసు, మోరంపూడి నాగేశ్వరరావు, పరసా చెన్నారావు, మాదల నరశింహారావు, మద్ది రామయ్య అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ దుర్గాప్రసాద్, తహసీల్దార్ విశ్వనాధరావు, ఎస్సై స్వామి, ఎంఈవో బ్రహ్మచారి, అన్ని శాఖల అధికారులు, గ్రామాల సచివాలయాల సిబ్బంది తదితరులు దేశిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏ.కొండూరులో..

ఏ.కొండూరు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం వైఎస్సార్ సీపీ నాయకులు, ఎంపీపీ కాలసాని నాగలక్ష్మీ, జెడ్పీటీసీ భూక్య గనియాలు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు కాలసాని చెన్నారావు, వైస్ ఎంపీపీ సిద్దం పద్మ, నాయకులు ఏ. వెంకటరెడ్డి, డి. సతీష్, జి.వెంకట్రావు, సాంబయ్య, పెదబాబు, చంద్రమోహన్రావు, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో..

విస్సన్నపేట: స్థానిక ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ సంఘానికి చెందిన క్యాలెండర్లను ఎంపీపీ ఆవిష్కరించారు. వైస్ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, ఏఎంసీ డైరెక్టర్ రెడ్డి శేషగిరి, సొసైటీ అధ్యక్షుడు రెడ్డి ముత్యాలరావు, ఎంపీటీసీ సభ్యుడు జి మల్లయ్య, కో–ఆప్షన్ మాజీ సభ్యుడు దస్తగిరి పాల్గొన్నారు.

జెడ్పీటీసీ సభ్యుడికి శుభాకాంక్షలు

విస్సన్నపేట జెడ్పీటీసీ సభ్యుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి నివాసం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి పాల్గొన్నారు. పుట్రేల గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకుడు మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి నివాసం వద్ద వైఎస్సార్ సీపీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు



ముసునూరులో కేక్ కట్ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



విస్సన్నపేటలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు లోకేశ్వరరెడ్డి

శోభనాచలునికి ఎమ్మెల్యే పూజలు

ఆగిరిపల్లి: నూతన సంవత్సరం పురస్కరించుకుని జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఆగిరిపల్లిలో వేంచేసియున్న శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామిని ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సోమవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు శేషుబాబు ప్రత్యేక పూజలు చేసి, తీర్థ, ప్రసాదాలు అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పల్లగానీ నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు, జిల్లా పంచాయతీ రాజ్ ఉపాధ్యక్షుడు రాఘవరపు సురేష్, నాయకులు అత్తి మురళి, రాణిమేకల సత్యనారాయణ, శీలం రామయ్య, ఈలప్రోలు సుబ్బయ్య, భాస్కర్ ప్రసాద్, చిమట శ్రీనివాసరావు, వాక సక్కేశ్వరరావు పాల్గొన్నారు.



గంపలగూడెం మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి



తిరువూరులో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో చైర్పర్సన్, కౌన్సిలర్లు



చాట్రాయి మండలం బూరుగుగూడెంలో కేక్ కట్ చేస్తున్న దేశిరెడ్డి దంపతులు



ఏ.కొండూరులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే



మైలవరం కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే వసంతవెంకట కృష్ణప్రసాద్

మైలవరం: మైలవరంలోని శాసన సభ్యుని కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ప్రవాస భారతీయులు లకిరెడ్డి జయప్రకాష్రెడ్డితో కలిసి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మైలవరంలోని సీఐ కార్యాలయంలో సీఐ మోహనరెడ్డి కేక్ కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్యే వసంతను కలిసిన ప్రజాప్రతినిధులు

మైలవరం: మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రముఖులు ఐతవరంలోని ఆయన నివాసంలో సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి, పొందుగల సర్పంచ్ గుగులోతు కోటమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు ఇస్లావత్ స్వామి, రాంబాబు, పొందుగల మాజీ సర్పంచ్ డొంకెన చలపతిరావు, మైలవరం వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

ముసునూరులో..

ముసునూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జి.రాణి అధ్యక్షతన ఎంపీపీ కొండా దుర్గాభవాని వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు సోమవారం కేక్ కటింగ్ చేసి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు కృష్ణకుమారి, లక్ష్మి, తహసీల్దార్ సుధ, ఎంఈఓ బీవీ సుబ్బారావు, ఏఈ సత్యప్రసాద్, ఏపీఎం బాబు, ఏపీఓ రోజీలీల పాల్గొన్నారు. కాట్రేనిపాడు సీఎస్ఐ హోలీ నూతన చర్చిలో గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు రాంబాబు కేక్ కట్చేశారు.

ఇళ్ల ముంగిళ్లలో రంగవల్లులు



నూజివీడు ఎంప్లాయిస్ కాలనీలో మహిళలు వేసిన రంగవల్లులు

నూజివీడు: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మహిళలు తమ ఇళ్ల ముంగిళ్లలో వేసిన రంగవల్లులు ఆకట్టుకుంటున్నాయి. ముగ్గులకు రంగులు దిద్దడంతో వాకిళ్లకు మరింత వన్నె తీసుకొచ్చాయి. ఎంప్లాయిస్ కాలనీ, అమ్మవారితోట, కోనేరుపేట, సమతానగర్, సిబ్బందిపేట, కొత్తపేట ప్రాంతాలలో ఇళ్ల ముంగిళ్లన్నీ ముగ్గులతో నిండిపోయాయి.

నూజివీడు అభివృద్ధికి నిరంతరం పాటుపడతా

ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే ప్రతాప్ కేక్ కట్చేశారు. నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవితాన్ని సాగించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. నూజివీడు డీఎస్పీ ఈ అశోక్కుమార్గౌడ్, సీఐలు ఆర్.అంకబాబు, ఎంవీవీఎస్ఎన్ మూర్తి, నియోజకవర్గంలోని ఎస్సైలు ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావుకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఏపీ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ, వైస్ చైర్మన్లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, వైఎస్సార్ సీపీ నూజివీడు పట్టణ, ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి మండలాల అధ్యక్షులు శీలం రాము, మూల్పూరి నాగవల్లేశ్వరరావు, మిద్దే బాలకృష్ణ, పలగాని నరసింహారావు తదితరులు ఎమ్మెల్యే ప్రతాప్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఏ.కొండూరు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ కె. రవికాంత్ను డీ పీఆర్టీయూ నాయకులు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ డీ పీఆర్టీయూకు సంబంధించిన నూతన సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరించారు. డీపీఆర్టీయూ నాయకులు రవికృష్ణ కుమార్, బండి గిరిబాబు, ఎస్కే సుభానీ, కనకరాజు పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి: ఎస్టీయూ ఆగిరిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీను సోమవారం ఎంపీపీ అనూష ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరరావు, ఎంఈఓ -1 సర్వేశ్వరరావు, ఎంఈఓ-2 ఆనంద్కుమార్, ఎస్టీయూ మండల అధ్యక్షుడు అంకం వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేణుగోపాలరావు, చౌటుపల్లి సురేష్, తాడి నరసింహారావు, షేక్ అబ్దుల్ హక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వసంతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఐతవరంలో ఎమ్మెల్యే వసంతకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఏసీపీ, సీఐలు

ఇబ్రహీంపట్నం: నూతన సంవత్సరం 2024 పురస్కరించుకుని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్కు మైలవరం నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఐతవరంలో ఎమ్మెల్యే స్వగృహంలో ఆయా మండలాల వారు చేరుకుని పుష్పగుచ్ఛాలు అందజేశారు. వెస్ట్జోన్ ఏసీపీ హనుమంతరావు ఆధ్వర్యంలో సీఐ పి.శ్రీను వివిధ మండలాల ఎస్ఐలు, జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, ఎంపీపీ పాలడుగు జోత్స, వైస్ ఎంపీపీ బాణావత్ నాగబాలమ్మ, సర్పంచి కాకి దేవమాత, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొంతా సాంబశివరావు, నాయకులు పాలడుగు దుర్గాప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్లు శివారెడ్డి, గాంధీ, జానీ, లంకే అంకమోహనరావు బాలాజీ, బి.వెంకటరావు, ఎన్టీటీపీఎస్ యూనియన్ నేతలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటింటికీ అక్షింతలు



దాములూరులో అక్షింతలు పంపిణీ చేస్తున్న గ్రామ వికాస్ సభ్యులు, మహిళలు



విస్సన్నపేట మండలం కోటిపల్లిలో అక్షింతలు కలుపుతున్న భక్తులు

దాములూరు(ఇబ్రహీంపట్నం): అయోధ్య రామ మందిరంలో రాముల వారి పాదాల చెంత పూజలు అందుకున్న అక్షింతలు గ్రామ వికాస్ ఆధ్వర్యంలో మండలంలోని దాములూరులో సోమవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. రాముల వారి దేవాలయం నుంచి వచ్చిన అక్షింతలు స్వామి వారి ప్రసాదంగా ఇంటింటికీ పంపిణీ చేస్తున్నట్లు గ్రామ వికాస్ సభ్యులు తెలిపారు. భజన సమాజం సభ్యులు సైకం సైదులు, సీహెచ్.గోపాలరావు పాల్గొన్నారు.

కోటిపల్లిలో..

కోటిపల్లి (విస్సన్నపేట): అయోధ్య రామస్పర్శ అక్షింతలకు మండలంలోని పుట్రేల పంచాయతీ కోటిపల్లి గ్రామంలోని ఆలయం వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేసేందుకు భక్తులు సిద్ధం చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి

ముసునూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ, నోడల్ అధికారి జి.రాణి, వైద్యాధికారి కరీముల్లా కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నెలలో నాలుగు రోజులు నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల షెడ్యూల్ను సోమవారం పత్రికలకు విడుదల చేశారు. ఈ నెల 2వ తేదీ బలివే, 9న గోపవరం–1, 19న లోపూడి, 23న సూరేపల్లి గ్రామాల సచివాలయాల పరిధిలో క్యాంపులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అమర గాయకులను స్మరించుకోవాలి



విజయవాడ కల్చరల్: అమర గాయకులను నిత్యం స్మరించుకోవాలని విశ్వమాతా చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకుడు నిడుమోలు రమాసత్యనారాయణ అన్నారు. మహానటి సావిత్రి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో అమర గాయకుల స్ఫూర్తి, ఆ పాత మధురాల సినీ సంగీత విభావరి గాయనీ గాయకులకు ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలుగు పాటకు అంతర్జాతీయ కీర్తిని తెచ్చినవారు ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం అని గుర్తు చేశారు. గాయనీ గాయకులు ఆ పాత మధుర గీతాలను ఆలపించారు. అనంతరం గాయనీ గాయకులను నిర్వాహకులు సత్కరించారు. సావిత్రి కళాపీఠం వ్యవస్థాపకురాలు పరచూరి విజయలక్ష్మి, ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణమూర్తి, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు ప్రభల శ్రీనివాస్, డాక్టర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి



ముసునూరు: నూతన సంవత్సరంలో ఉపాధ్యాయ నాయకులు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్ సూచించారు. ఎంఈఓ బీవీ సుబ్బారావు అధ్యక్షతన సోమవారం యూటీఎఫ్ 2024 క్యాలెండర్, డైరీని నేతలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మి, కృష్ణకుమారి, ఎంపీడీఓ రాణి, తహసీల్దార్ సుధ పాల్గొన్నారు.

సుబ్రహ్మణేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట



మేడూరు(గంపలగూడెం): గంపలగూడెం మండలం మేడూరు అంజనాద్రికొండ పైన వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట సోమవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు రామడుగు విక్రమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ముత్యాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.